# శివారులో రౌడీషీటర్ల హల్‌చల్

### ప్రశ్నించిన పోలీసులపై దాడికి యత్నం

### నార్సింగి బృందావన్ కాలనీలో కలకలం

మణికొండ, జూలై 13: నగర శివారులో రౌడీషీటర్లు హల్‌చల్ చేస్తున్నారు. దశాబ్ద కాలంగా రౌడీషీటర్ల మాటే వినపడని నగరంలో ఇప్పుడు వీరంగం సృష్టిస్తున్నారు. నగర శివారు ప్రాంతంలోని నార్సింగి మున్సిపాలిటీ బృందావన్ కాలనీలో ఓ ప్లాట్ కబ్జా విషయంలో కొంత మంది రౌడీషీటర్లు, యువకులు తిష్ట వేశారు. ఇటీవల మణికొండ మున్సిపాలిటీ పరిధికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేందర్, అతడి స్నేహితుడు ప్రవీణ్ అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసిన పోలీసులు ఆ కేసు విచారణలో భాగంగా శనివారం బృందావన్ కాలనీకి వెళ్లారు. ప్లాట్ వివాదంలోనే వారు అదృశ్యమైనట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లారు. ఈ సైట్ ఎవరిది, ఇక్కడ మీరంతా ఎందుకు ఉన్నారని ప్రశ్నించిన పోలీసులపై అక్కడ ఉన్న రౌడీషీటర్లు, వారి అనుచరులు కత్తులు, హాకీ స్టిక్స్‌తో పోలీసులపై దాడి చేసేందుకు యత్నించారు. అంతేకాక పోలీసుల పైకి బుల్ డాగ్స్(కుక్కలను) వదులుతామంటూ బెదిరించారు. ఒక్కసారిగా నార్సింగి పోలీసులు భయభ్రాంతులకు గురై.. పోలీసు బలగాలను అక్కడకు రప్పించారు. బలగాలను చూసిన వారు అక్కడ నుంచి పారిపోయేందుకు యత్నిస్తుండగా రౌడీషీటర్లు అహ్మద్ ఖాన్, షేక్ అమ్దాన్, మహ్మద్ జాఫర్, అమద్ మసూద్‌లను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. మరికొంత మంది కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు.

### అసలు విషయం ఏమిటంటే..?

శివారు ప్రాంతం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీలో ఓ ప్లాట్ విషయమై వివాదం చెలరేగుతున్నట్లు తెలిసింది. ఈ ప్లాట్ విలువ రూ.25 కోట్ల వరకు మార్కెట్‌లో పలుకుతుండగా ప్లాట్‌ను కబ్జా చేసే విషయంలో ఓల్డ్ సిటీకి చెందిన పలువురు రౌడీషీటర్లను అక్కడ తిష్ట వేయించి ఆక్రమిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇదే వివాదంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరేందర్, ప్రవీణ్‌ను సైతం కిడ్నాప్ చేసినట్లు.. వారి ఆచూకీ మూడు రోజులుగా తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. ఈ కేసు విషయంలో భాగంగా విచారణకు వెళ్లిన పోలీసులపై దాడికి యత్నించినట్లు పోలీసులు తెలిపారు. కొన్ని రోజులుగా నార్సింగి మున్సిపాలిటీలో అక్రమార్కుల ఆగడాలు హెచ్చుమీరుతున్నాయి. ఈ వివాదాల విషయమై భూ బాధితులు ఎవరు తమను ఆశ్రయించలేదని, వ్యక్తులు అదృశ్యమైన విషయంలోనే రౌడీ మూకల ఆగడాలు బయటకు వచ్చాయని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పోలీసులపై దాడికి యత్నించిన నలుగురిని అరెస్టు చేసి రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి న్యాయస్థానానికి తరలించామని, వారికి 7 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

### బాధితులుంటే పోలీసులను ఆశ్రయించాలి: ఇన్‌స్పెక్టర్

కొన్ని రోజులుగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో భూ వివాదాలు చెలరేగుతున్నట్లు మాకు ప్రాథమిక విచారణలో తెలిసింది. భూ వివాదాలు ఏమైనా ఉంటే న్యాయస్థానం ద్వారా తేల్చుకోవాలని నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు.

# ఒడిశాలో ఘోర రోడ్డు ప్రమాదం

### పాతబస్తీకి చెందిన ముగ్గురు మృతి

### తీర్థయాత్రకు వెళ్లిన 30 మంది బృందం

మృతులు ఉదయ్‌సింగ్, క్రాంతిభాయ్, ఉస్సలయ్య

చార్మినార్, జూలై 13: పాత బస్తీవాసుల తీర్థయాత్ర విషాదంగా మారింది. ఒడిశాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికంగా పలు కుటుంబాల్లో తీరని శోకం మిగిల్చింది. మృతులు, క్షతగాత్రులంతా ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడంతో ఏ ఇంట్లో చూసినా రోదనలు మిన్నంటాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పాతబస్తీలోని చత్రినాక ఠాణా పరిధిలోని దానయ్య నగర్‌కు చెందిన ఉదయ్‌సింగ్ (65) వృత్తిరీత్య డ్రైవర్. అంతే కాకుండా ప్రతి సంవత్సరం స్వయంగా డ్రైవింగ్ చేస్తూ నార్త్ ఇండియాలోని పలు పుణ్యక్షేత్రాలకు తీర్థయాత్ర నిర్వహిస్తాడు. దీంతో స్థానికులు చాలా మంది ఉదయ్‌సింగ్ వెంట యాత్రకు వెళ్తుంటారు. ఈ క్రమంలోనే ఈ నెల 8న స్థానికులతో కలిసి ఉదయ్‌సింగ్ ప్రైవేటు బస్సులో తీర్థయాత్రకు బయలుదేరాడు. అందులో భాగంగా చత్రినాక పోలీస్‌స్టేషన్ పరిధిలోని కందికల్ గేట్, అరుంధతి కాలనీ ప్రాంతాలకు చెందిన 30 మందికి పైగా తీర్థయాత్రకు వెళ్లారు. యాత్రలో భాగంగా జోగులాంబ, విజయవాడ కనకదుర్గా అమ్మవారితోపాటు పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటూ నార్త్ ఇండియా తీర్థయాత్రలకు బయలుదేరారు. శుక్రవారం సాయంత్రం పూరీ జగన్నాథ దేవాలయాన్ని సందర్శించుకున్న యాత్రికుల బృందం గయా తీర్థయాత్రకు ప్రయాణమయ్యారు. కాగా శనివారం తెల్లవారు జామున గయాకు చేరుకుంటున్న సమయంలో గుర్తు తెలియని వాహనం వారి బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సు నడుపుతున్న ఉదయ్‌సింగ్, అతడి సోదరి క్రాంతిభాయ్(54)తోపాటు అదనపు డ్రైవర్ ఉప్పలయ్య(70) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. బస్సులో ప్రయాణిస్తున్న 30మంది యాత్రికుల్లో పలువురు తీవ్రగాయాలకు గురయ్యారు.

సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు క్షతగాత్రులను స్థానికంగా ఉన్న దవాఖానకు తరలించారు. మృతి చెందిన ఉదయ్‌సింగ్, క్రాంతిబాయ్, ఉప్పలయ్య మృతదేహాలను స్థానికంగా ఉన్న ప్రభుత్వ దవాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. జరిగిన ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### విషాదం నింపిన తీర్థయాత్ర..

తీర్థయాత్రలు చేపట్టే ఉదయ్‌సింగ్, క్రాంతిభాయ్ అన్నాచెల్లెళ్లు. నివాసం కూడా పాతబస్తీలోని దానయ్య నగర్‌లో అన్నాచెల్లెలు పక్కపక్క ఇళ్లలోనే నివాసం ఉంటారు. యాత్ర సమయంలో సైతం తన అన్నతో పాటు డ్రైవింగ్ క్యాబిన్‌లోనే ఆమె కూర్చున్నది. ఈ క్రమంలోనే దుర్ఘటన జరిగిన సమయంలో కూడా ఉదయ్‌సింగ్ బస్సు నడుపుతుండగా క్రాంతిభాయ్, అదనపు డ్రైవర్ ఉప్పలయ్య డ్రైవింగ్ క్యాబిన్‌లో కూర్చొని ఉన్నట్లు యాత్రికుల బంధువులు తెలిపారు. అయితే ప్రమాదంలో బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో బస్సు నడుపుతున్న ఉదయ్‌సింగ్‌తో పాటు డ్రైవింగ్ క్యాబిన్‌లో ఉన్న ఆయన సోదరి క్రాంతిభాయ్, అదనపు డ్రైవర్ ఉప్పలయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆప్యాయంగా పలకరించే అన్నా చెల్లెలైన క్రాంతిభాయ్, ఉదయ్‌సింగ్‌లు మృతి చెందిన విషయం తెలియడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకరిని విడిచి ఒకరు ఉండలేని అన్నాచెల్లెలు.. మరణంలోనూ కలిసి వెళ్లారంటూ వారు కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగు పొరుగువారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను, తోటి యాత్రికులను నగరానికి తరలించేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు విజ్ఞప్తి చేశారు.

వివరాలు వెల్లడిస్తున్న మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి

# భార్యను చంపిన భర్త అరెస్టు

### గంటల వ్యవధిలోనే కేసు చేధించిన పోలీసులు

ఉప్పల్, జూలై 13 : వీడియోలు చేస్తూ తనను పట్టించుకోవడం లేదని భర్త భార్యతో గొడవపడ్డాడు. ఈ ఘర్షణలో భార్యను హత్యచేసి, గోనె సంచిలో పెట్టి భర్త పరారయ్యాడు. ఈ కేసులో గంటల వ్యవధిలోనే నిందితుడిని ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి, కేసును చేధించారు. శనివారం ఉప్పల్‌లోని మల్కాజిగిరి ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ చక్రపాణి కేసు వివరాలు వెల్లడించారు. ఒడిశాకు చెందిన ప్రదీప్ బోలా, మధుస్మిత(28) భార్యాభర్తలు. వీరికి పదినెలల పాప ఉంది. వీరు ఉప్పల్ న్యూ భరత్‌నగర్‌లో ఉంటున్నారు. అయితే తాళం వేసిన వారి రూం నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఆ రూం వద్దకు వచ్చి పరిశీలించగా సంచిలో మృతదేహం కనిపించింది. అయితే భర్త కనిపించకపోవడంతో హత్య చేసి పరారైనట్లు భావించి.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బేగంపేటలో స్నేహితుడి వద్ద ఉంటూ మరో హోటల్‌లో పనిచేస్తున్న ప్రదీప్ బోలాను పోలీసులు అరెస్టు చేశారు.

### వీడియోలు.. అనుమానమే హత్యకు దారి తీసింది..

వీడియోలు చూస్తూ, తనను పట్టించుకోవడం లేదని, అనుమానం పెంచుకుని హత్య చేశాడు. గత ఆదివారం భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో రొట్టెలు చేసే పీటతో భార్య తలపై ప్రదీప్‌బోలా బలంగా కొట్టాడు. దీంతో మధుస్మిత అపస్మారకస్థితిలోకి చేరుకుంది. మధుస్మిత మెడకు చీరను గట్టిగా బిగించాడు. బియ్యం సంచిలో మృతదేహం పెట్టి, ఇంట్లోని బాత్‌రూంలో ఉంచాడు. అనంతరం పాపను తీసుకొని వెళ్లిపోయాడు. ఈ క్రమంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వెళ్లిన ప్రదీప్‌కు ఏం చేయాలో తెలియక, పాపను అక్కడ ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి ఇప్పుడే వస్తానంటూ వెళ్లి తిరిగిరాలేదు. దీంతో ప్రయాణికుడు రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు. అక్కడి నుంచి ప్రదీప్ బేగంపేటలోని స్నేహితుడి వద్దకు వెళ్లి, అక్కడే మరో హోటల్‌లో చెఫ్‌గా పనిచేస్తున్నాడు. ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి, గంటల వ్యవధిలో నిందితుడిని పట్టుకున్నారు.

# రవిచంద్ర కిడ్నాప్ కథ సుఖాంతం

### జూబ్లీహిల్స్ పోలీసుల అదుపులో కన్సల్టెన్సీ ఏజెన్సీల ప్రతినిధులు

### ఉద్యోగాల పేరుతో మోసం చేశారు : బాధితులు

జూబ్లీహిల్స్, జూలై 13 : జిగ్లిజ్ కంపెనీ సీఈఓ రవిచంద్ర కిడ్నాప్ కథ సుఖాంతమైంది. నిరుద్యోగుల నుంచి రూ.1.50 లక్ష లకు పైగా వసూలు చేసి రెండు నెలలపాటు జీతాలు ఇచ్చి ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా ఎగనామం పెట్టిన ఆ సంస్థ సీఈఓ రవిచంద్రను సంబంధిత కన్సల్టెన్సీ ఏజెన్సీలకు చెందిన 8 మంది ప్రతినిధులు ఈ నెల 9న అర్ధరాత్రి జూబ్లీహిల్స్ రోడ్ నం.69లో గల అతడి నివాసం నుంచి తీసుకెళ్లారు. ఉద్యోగుల వివాదం పరిష్కరించుకునేందుకు అని చెప్పి తన కొడుకును తీసుకెళ్లి కిడ్నాప్ చేశారని అతడి తల్లి వి.మాధవి ఈనెల 12న జూబ్లీహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన జూబ్లీహిల్స్ పోలీసులు శ్రీశైలం హైవే దగ్గర ఒక లాడ్జిలో ఉన్న రవిచంద్రతో పాటు ముగ్గురు కన్సల్టెన్సీ ఏజెంట్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 80 ల్యాప్‌టాప్‌లు, 2 కార్లు స్వాధీనం చేసుకున్నామని జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి వెల్లడించారు. రవిచంద్రను అతడి తల్లికి అప్పగించామని, అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా.. ఉద్యోగాలిప్పిస్తామని తమను మోసం చేశాడని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ బయట బాధితులు మీడియాతో తమ గోడు వెల్లబోసుకున్నారు. తమ నుంచి రూ.2 లక్షల చొప్పున వసూలు చేసి 2 నెలలు మాత్రమే జీతాలిచ్చి, మార్చి నుంచి జీతాలివ్వడం లేదని వాపోయారు. అంతేకాక ఆంధ్రప్రదేశ్‌లో ఒక అభ్యర్థి ఎన్నికల ప్రచారానికని తీసుకెళ్లి అదనంగా ఇన్సెంటివ్ ఇస్తామని చెప్పి మోసం చేశారని బాధితులు పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

# గోల్కొండ బోనాల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, జూలై 13 (నమస్తే తెలంగాణ): గోల్కొండ బోనాల నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేందుకు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు, ఆంక్షలు విధిస్తూ నగర పోలీసు కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 14, 18, 21, 25, 28, ఆగస్టు 1, 4 తేదీల్లో గోల్కొండ బోనాల జాతర జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా తేదీల్లో గోల్కొండ, పరిసర ప్రాంతాల్లో ఇతర వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని సీపీ సూచించారు. అంతేకాకుండా బోనాల జాతరకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

### ఇదిగో పార్కింగ్ స్థలాలు..

రామ్‌దేవ్‌గూడ వైపు నుంచి మక్కై దర్వాజ మీదుగా గోల్కొండకు వచ్చే భక్తులు తమ ఫోర్ వీలర్ వాహనాలను రామ్‌దేవ్‌గూడ ఏఓసీ సెంటర్‌కు ఎదురుగా ఉన్న మిలటరీ గ్రౌండ్‌లో పార్క్ చేయాలి. ద్విచక్ర వాహనాలను గోల్కొండ వాల్ పక్కనే ఉన్న ఆషూర్‌ఖాన వద్ద పార్క్ చేయాలి.

- లంగర్‌హౌజ్ వైపు నుంచి ఫతే దర్వాజ మీదుగా గోల్కొండకు వచ్చే భక్తులు తమ ఫోర్ వీలర్ వాహనాలను అలంకార్ థియేటర్, దానికి ఆనుకుని ఉన్న ఓల్డ్ పెట్రోల్ పంప్ వద్ద పార్క్ చేయాలి. ద్విచక్ర వాహనాలను హుడా పార్క్ వద్ద పార్క్ చేయాలి.
- షేక్‌పేట, సెవన్ టూంబ్స్ మీదుగా గోల్కొండకు వచ్చే భక్తులు తమ ద్విచక్ర వాహనాలను గోల్ఫ్ క్లబ్ పార్కింగ్‌లో, మూడు, నాలుగు చక్రాల వాహనాలను డెక్కన్ పార్క్ వద్ద పార్క్ చేయాలి.
- పైన పేర్కొన్న మార్గాల్లో ఉదయం 8 నుంచి రాత్రి 11గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నందున ఇతర వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

# పేదల బియ్యం.. పక్కదారి

### భారీగా పట్టుబడ్డ పీడీఎస్ బియ్యం.. బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న నలుగురు సభ్యుల ముఠా అరెస్ట్

### అక్రమంగా నిల్వ చేసిన 96 బస్తాల బియ్యం, 26 బస్తాల గోధుమలు స్వాధీనం

వెంగళరావునగర్, జూలై 13 : పేదల బియ్యాన్ని అక్రమార్కులు తినేస్తున్నారు. గరీబోళ్ల ఆకలి తీర్చాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తక్కువ ధరకు కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించి దళారులు తమ జేబులు నింపుకుంటున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు పీడీఎస్ బియ్యం స్థావరాలపై దాడులు నిర్వహించి.. నలుగురు సభ్యుల ముఠాను పట్టుకొని, భారీగా పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. జవహర్‌నగర్‌కు చెందిన అబ్దుల్ రషీద్ (33) రహ్మత్‌నగర్‌కు చెందిన ఎండీ యాసిన్ (36), సర్పరాజ్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తక్కువ ధరకు బియ్యం, గోధుమలను కొనుగోలు చేశారు. ఇలా కొన్న బియ్యాన్ని జవహర్‌నగర్‌కు చెందిన షానవాజ్ (35)కు విక్రయిస్తున్నారు. భారీగా పీడీఎస్ బియ్యం, గోధుమలను నిల్వ చేసిన స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిలువ చేసిన 96 బస్తాల్లో ఉన్న 4,950 కిలోల పీడీఎస్ బియ్యం.. 26 బస్తాల్లో ఉన్న 1,170 కిలోల గోధుమలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 6 టన్నుల కుపైగా బియ్యం, గోధుమలను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. జవహర్‌నగర్‌కు చెందిన సయ్యద్ షానవాజ్ (35), అబ్దుల్ రషీద్ (33) రహ్మత్‌నగర్‌కు చెందిన ఎండీ యాసిన్ (36), సయ్యద్ సర్పరాజ్‌ల ముఠాను పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసును తదుపరి దర్యాప్తు నిమిత్తం మధురానగర్ పోలీసులకు అప్పగించారు. అర్హులైన పేదల నోట్లో మట్టికొట్టి బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే ఉపేక్షించేదిలేదని.. కఠినంగా వ్యవహరిస్తామని మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య

# ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

ఖైరతాబాద్, జూలై 13 : ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫతేనగర్‌లో ఈ నెల 12న ఓ ట్రాన్స్‌జెండర్ దారుణ హత్యకు గురైందని, దీని వెనుక రౌడీషీటర్ల హస్తం ఉందని ఆరోపించారు. గతంలోనే సదరు రౌడీషీటర్లు ట్రాన్స్‌జెండర్లపై దాడులు చేయడంతో పాటు వారి డబ్బులు సైతం లాక్కున్నారని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఎస్సీ మహిళలకు చైర్మన్ పదవులు ఇవ్వరా?

ఖైరతాబాద్, జూలై 13 : కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ మహిళలు చైర్మన్ పదవులకు అర్హులు కాదా ? అని జై భీమ్ మహిళా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అంజలి కుమారి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ విభాగంలో డివిజన్, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో కీలక పోస్టుల్లో తీరని అన్యాయం జరుగుతున్నదన్నారు. పురుషులతో సమానంగా పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళలను ఏ పార్టీ మోసం చేసినా, మహిళ లందరూ ఏక తాటిపైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# నాగర్‌సోల్ రైల్లో దొంగతనం

కాచిగూడ, జూలై 13 : నాగర్‌సోల్ రైలులో ప్రయాణికురాలి బ్యాగులోంచి గుర్తుతెలియని వ్యక్తులు డైమండ్స్, బంగారు ఆభరణాలు, నగదును తస్కరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌కు చెందిన నాయుడు భార్య కె.కవిత (50) నాగర్‌సోల్ రైలులో కాచిగూడకు వస్తుంది. పూర్ణ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు బోగిలోకి వచ్చి కవిత బ్యాగులోని రూ.10 లక్షల విలువచేసే డైమండ్స్,10 తులాల బంగారు ఆభరణాలు, రూ. 20 వేలను దొంగిలించుకుని పారిపోయారు. శనివారం కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ బి.జి.ప్రసాద్‌రావు తెలిపారు.

## మద్యం బాటిళ్లు తీసుకొచ్చిన వ్యక్తిపై కేసు

జూబ్లీహిల్స్, జూలై 13 : గోవా నుంచి ఎక్సైజ్ డ్యూటీ చెల్లించకుండా పది మద్యం బాటిళ్లు తీసుకొచ్చిన వ్యక్తిపై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం.2 కు చెందిన బోరిగొర్ల ఆనంద్‌పాల్ అనే వ్యక్తి 10 మద్యం బాటిళ్లను గోవా నుంచి ఎలా ప్యాక్ చేసి తీసుకువచ్చింది వీడియో తీసి తన మిత్రులకు షేర్ చేశాడు. ఇది వైరల్ కావడంతో దీని ఆధారంగా ఎక్సైజ్ డీటీఎఫ్ పోలీసులు సంబంధిత వ్యక్తి ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా 10 మద్యం బాటిళ్లు దొరికాయి. ఎక్సైజ్ డ్యూటీ చెల్లించకుండా మద్యం బాటిల్స్‌ను తీసుకొచ్చిన వ్యక్తిపై ఇన్‌స్పెక్టర్ సీహెచ్.విజయ్ 1968 ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

### ASTROLOGY

★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ।। జాతిరత్నాలు లభించును. సంప్రః SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

### PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

### PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

### WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం।। గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

### REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699/- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-333839

### GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

### CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

### TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578. NT-339536-All

### OLD AGE HOME



★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

### PLOT FOR SALE



★విహారి న్యూ City శ్రీశైలం హైవే, కడ్తాల్ దగ్గర, DTCP RERA Apprd. ప్లాట్లు, ఫార్మా విలేజ్ మెగా టౌన్‌షిప్, RRRకి దగ్గరలో గ।। 8,459/- & EMI సౌ।, CC రోడ్లు మొ।। అన్ని Devps.తో. Ph: 9985469896. NT-325871

★వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★450 Acres Golf Resort Sandalwood Farm Plots. Just Pay 2 Lacks only, Balance is Equal Installments. Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి అనుకుని 50 ఎకరాల ఫార్మ్‌ల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★కల్వకుర్తి మున్సిపాలిటీ లిమిట్స్‌లో INDP ఓపెన్ ప్లాట్స్, తిరుపతి బైపాస్ రోడ్‌కు దగ్గరలో, 40' రోడ్స్ All Devps.తో, ఇప్పుడే ఇల్లు కట్టు